
పేషెంట్ చెప్పే కథలు




పాలరాతి శిల్పంలా నిశ్చలంగా కూర్చుంది శచి. శూన్యనయనాలతో ఎదురుగావున్న గోడవంక చూస్తుందామె.

"ఏమ్మా! ఒంట్లో ఎలావుంది?" ఆమె భుజం మీద చెయ్యేసి ఆప్యాయంగా అడిగింది శ్రుతి.

"ఏం బావుండడం. ఎతుబారం బావుండడం...." శచి తల్లి వైదేహి పెద్ద కంఠంతో అందుకుంది.

"ఒక్క నిమిషం. మీ రిలా రండి." వైదేహి చెయ్యి పుచ్చుకుని ప్రక్క రూమ్ లోకి తీసుకు వెళ్ళింది శ్రుతి.

"ఆ అమ్మాయి ఝుడుసుకునేలా మీరంత గట్టిగా చెప్తే ఎలా?" మందలింపుగా అంది శ్రుతి.

"నా తీరే అంత. ఇప్పుడు క్రొత్తగా ఏం నేర్చుకుంటాను?" కరుగ్గా అంది వైదేహి.

"శచి పూర్తిగా కోలుకోకుండానే వద్దన్నా వినకుండా తీసుకెళ్ళిపోయారు." ఆవిడ మాటల్ని పట్టించుకోకుండా ఏదో చెప్పబోతున్న శ్రుతిని మధ్యలోనే ఆపిందావిడ.

"అంతా మా ఖర్మ. నేనట్లాంటినోములు నోచాను. ఇట్లాంటి కొరకరానికొయ్య పుట్టుకొచ్చింది." ఆవిడ వేదాంత శ్రవణం చిరాకు పుట్టిస్తోంది శ్రుతికి.

"లక్షణంగా పెళ్ళిచేస్తే మొగుడితో కాపరం చేసుకోకుండా ఈ పెంకెతనమేమిటి, మీరైనా చెప్పండి" శ్రుతిని నిలదీసిందావిడ. ఆవిడలా అనగానే మొదటిసారి తనుచూపిన శచి రూపం గుర్తుకొచ్చి వెన్ను జలదరించింది శ్రుతికి.

వాచిపోయి ఎర్రగావున్న కళ్ళు. కందిపోయిన చెక్కిళ్ళు. కుసుమ కోమలంగా వున్న ముఖంనిండా గాట్లు. ఛిద్రమై తెగి వేలాడుతున్న మల్లెలమాల. మెడలో పసుపుతాడు. రక్తసిక్తమైన తెల్లచీర. పెనుతుఫానులో లేలేత ఆకులా కంపిస్తున్న శరీరం....శచిని చూడగానే బాధతో వాణికింది శ్రుతి గుండె.

"ఏం జరిగిందమ్మా?" శచిని పరీక్ష చేస్తూ శచి వదిన సువర్చలను అడిగింది శ్రుతి.

"ఈ రోజు శోభనం..." సంకోచంతో సిగ్గుతో ఆగిపోయిందామె.

"ఏమవుతుందీ అమ్మాయిమీకు?" సెలైన్‌స్టార్ట్ చేస్తూ అడిగింది శ్రుతి.

"మా ఆడబడుచు."

"మీరు కాసేపు బయట కూర్చోండి" గ్లవ్ చేతికి తొడుక్కుంటూ చెప్పింది శ్రుతి. శచిని టేబిల్ మీదకు మార్పించి మర్మావయవాల్ని విడదీసి రక్తం ఎక్కడి నుంచి వస్తోందో చూడడానికి ప్రయత్నించింది. మత్తు ఇంజక్షన్ చేసినా బాధతో విలవిలలాడింది శచి. మర్మావయవాలు, యోనిద్వారం, యోని లోపలి భాగం దారుణంగా చీరుకుపోయాయి. లోతుగా చీరుకుపోయినచోటల్లా కుట్టి బ్లీడింగ్ ఆగిందని నిర్ధారణ చేసుకుని, గాయాలన్నిటికీ ఆయింట్‌మెంట్ రాసింది శ్రుతి.

ఒక బాటిల్ రక్తం, రెండు బాటిల్స్ సెలైన్ ఎక్కించాకగాని శచి జనరల్ కండిషన్ మెరుగుపడలేదు. మరునాటి ఉదయందాకా భయంతో, బాధతో శచి వేస్తున్న కేకలు శ్రుతి చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. ఏ చిన్న శబ్దమయినా సరే, తన భర్తే వస్తున్నాడేమోనని బెదిరిపోతూ విహ్వలంగా చూస్తున్న ఆ పసిదాన్ని చూస్తూంటే హృదయం దేవేసినట్లుగా వుంది శ్రుతికి.

"యింత చిన్నపిల్లకి అప్పుడే పెళ్ళి చేశారేమిటమ్మా?" సువర్చలను అడిగింది శ్రుతి. అప్పటిదాకా సువర్చలలో ఆవిర్లు కక్కుతున్న ఆవేశం శ్రుతి ప్రశ్నతో ఒక్కసారిగా బయటికిపొంగింది.

"ఏం చెప్పమంటారు, ఒత్తిమూర్ఖులు. నేనూ మావారూ అప్పుడే దానికి పెళ్ళేమిటి, చదివించుదామని చివరిక్షణందాకా దెబ్బలాడాము. వినిపించుకుంటేనా!! మా అత్తగారిది మొండిపట్టు. ఇంతోటి సుగుణాభిరాముడు మరి దొరకనే దొరకడని ఆవిడ అభిప్రాయం.... దానికి నిండా పన్నెండేళ్ళులేవు, మెచ్యూర్ అయి రెండు నెలలన్నా అవలేదు. ఆ మహానుభావుడు దీని ప్రాణం తియ్యడానికి ముప్పైఏళ్ళు నిండుతున్నా యిప్పటిదాకా పెళ్ళిచేసుకోకుండా కూర్చున్నాడు. మా అత్తగారికి స్వయానా తమ్ముడు- దానికితోడు వెయ్యి రూపాయల ఉద్యోగం, వెనక కట్టుకుపోయినా తరగనంత ఆస్తి. డబ్బుమైకంలో

ఆవిడకు యింకేం తెలియడంలేదు. అతని తిరుగుళ్ళు, వ్యసనాలు తెలిసికూడా పెళ్ళయితే వాడే కుదురుగా వుంటాడని కొట్టి పారేసి మా అందరితో యుద్ధం చేసి ఈ పిల్ల మెడలువంచి తాళి కట్టించింది."

"భలేఆవిడ!" ఆశ్చర్యంగా చూసింది శ్రుతి.

"భలే ఆవిడని నెమ్మదిగా అంటారు, దేవాంతకురాలు!! అంత డబ్బు యావ వున్న మనిషిని ఇంకెక్కడా చూడం.... ఇంక అతనెలాంటివాడో చూశారుగా!" ఏదో పీడకల కంటున్నట్లుగా సువర్చల కళ్ళు భయంతో, బాధతో రెపరెపలాడాయి.

"అతి భయంకరంగా రేప్ చేశాడు దాన్ని. భయంతో అది అరిచిన అరుపులు విని నా గుండె లవిసిపోయాయి. దాని ఏడుపువిని నా ప్రాణం కడగట్టిపోయింది." సువర్చల గొంతు రుద్ధమయింది.

నాలుగయిదు రోజుల్లో శారీరకంగా కొంత కోలుకుందిగాని మానసికంగా అలాగేవుంది శచి. అవే బిత్తర చూపులు, భయంతో కంపించిపోవడం, వున్నట్టుండి పెద్దగా ఏడవడం. ఆమె భయాన్ని పోగొట్టి మానసిక స్వాస్థ్యం చేకూర్చడానికి శ్రుతి ప్రయత్నిస్తూ వుండగానే శచి తల్లి బలవంతంగా ఆమెను యింటికి తీసుకుపోయింది.

"మిమ్మల్నే" వైదేహి అదిలింపుతో వాస్తవంలోకి వచ్చింది శ్రుతి.

"దాన్లో ఏం జబ్బుందో కాస్త కనిపెట్టి చూడండి. ఆడినో దెయ్యాన్ని చూసినట్లు చూస్తోంది. ముట్టుకుంటేచాలు తెలివితప్పి పడిపోతోంది. దీని వాలకంచూసి దీన్నసలు ఏలుకోను పొమ్మంటున్నాడు. ఇంకోపెళ్ళి చేసేసుకుంటా నంటున్నాడు....నాలుగు రోజుల్లో కోలుకుని కాపరానికెళ్ళేలా మంచి మందులు రాసివ్వండి. మీ ఋణ ముంచుకోను." బడబడ చెప్పుకుపోతూం దావిడ.

"ఆ అమ్మాయి నిప్పుడు కాపరానికి పంపడం కంటే తెలివితక్కువపని మరొకటుండదు. కొన్నాళ్ళు ఆమె మానాన ఆమెను వదిలేయండి. చదువుకోనివ్వండి. ఏదో ఒక వ్యాపకంలోపడితే అన్నీ క్రమేపి సర్దుకుని మామూలు మనిషవుతుంది. అప్పుడు ఆలోచించుదురుగాని కాపురానికి పంపే సంగతి." ఆవిడ దురుసుగా మాట్లాడుతున్నా సహనంవహించిఆమెతో ఎంతో సేపు వాదించి నచ్చచెప్పాలని చూసింది శ్రుతి.

"మంచి బాగా చెప్తున్నావు. నీ దగ్గరకు రావడం కొరివితో తలగోక్కున్నట్లుగా వుంది. బాల్చెల్లే యిట్లాంటి సలహాలింకెవ్వరికి యివ్వమాక. కాపరం నిలబెట్టడం గొప్పగాని, కాపరం కూలదొయ్యడం పెద్ద బ్రహ్మ విద్య కాదు." తెల్లబోయి చూస్తున్న శ్రుతిని దులిపేసి రుసరుసలాడుతూ శచి చెయ్యి పుచ్చుకుని బరబరా లాక్కుపోయింది వైదేహి.


# JOIN AT ONCE

BEST RESULT! VERY LOW FEE! EFFICIENT POSTAL TUITION!

1. M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M. LL. B. (Any Degree Holders are eligible)
2. MYSORE/ANDHRA B. A., B. Com. & M. A., (No previous School or College study required)
3. OSMANIA B.A., B.Com (One Sitting) (P.U. C. / INTER Passed are Allowed.)
4. S.V. M.A.,/M. Com (Two Sittings)
5. COM. UNIVERSITY-INTER, D. Com, B.Com, B.Com (Hons) & M.Com (S.S.L.C., S. S. C., H. S.C., MATRIC, P. U. C., Pre-degree, INTER, ENGG. DIPLOMA Passed/Failed are eligible)
6. ANDHRA MATRIC (No Previous School Study required) Bank Officers / Clerks Course., Allopathy.
7. ACCOUNTANCY 8. SERVICE COMMISSION

POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!

Recognised and Affiliated with I. A. E., I. B. A. M., A. I. C. A & COM. UNIVERSITY

GUARANTEE CERTIFICATE WILL BE ISSUED

For full particulars please send Rs 2/- by M.O.

**SRI MURUGAN TUTORIALS**

[Estd : 21-3-1952 Govt Regd No. : 3072]

H. O : RISHIVANDIAM, PIN-606 205, TAMILNADU.

Regional Office : 41, Arcot Road, Kodambakkam, MADRAS-24